నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# పెద్దపల్లి

ఆదివారం 8 అక్టోబర్ 2023 | SUNDAY, OCTOBER 8, 2023 | PEDDAPALLI | పేజీలు : 12 PAGES

## అంబేద్కర్ భవనం చైతన్య వేదిక కావాలి



కరీంనగర్: చింతకుంటలో అంబేద్కర్ భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి గంగుల కమలాకర్, చిత్రంలో మేయర్ సునీల్‌రావు

- ఐఏఎస్, ఐపీఎస్‌లను తయారు చేసే కేంద్రంగా మారాలి
- రాష్ట్రంలో అతిపెద్ద అంబేద్కర్ భవనం కరీంనగర్‌లోనే నిర్మాణం
- దళితబంధుతో వేలాది కుటుంబాల్లో వెలుగులు
- పారిశ్రామికవేత్తలుగా దళితులు
- మరొకరికి ఉపాధి చూపేలా ఎదగడం సంతోషం
- చింతకుంటలో మంత్రి గంగుల కమలాకర్

.. IVలో

..మధ్యపేజీలో

# బీఆర్ఎస్.. నయాజోష్

- నియోజకవర్గాల్లో కలియదిరుగుతున్న అభ్యర్థులు
- ముమ్మరంగా అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు
- మరోవైపు జనంతో మమేకమవుతూ కార్యక్రమాలు
- ఊరూరా పెరుగుతున్న బలం.. బలగం
- గులాబీ అభ్యర్థులకు సంపూర్ణ మద్దతు
- తాజాగా, బహిరంగ సభలకు నీరాజనం
- స్వచ్ఛందంగా తరలివచ్చి జై కొట్టిన ప్రజలు
- శ్రేణుల్లో నూతనోత్సాహం
- ప్రజా స్పందనను చూసి ప్రతిపక్షాల బేజారు



## కదులుతున్న జనం.. సభలు గ్రాండ్ సక్సెస్




నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థులకు మద్దతు పెరుగుతున్నది. సబ్బండవర్గాల ప్రజానీకం ఆశీర్వాదాలు అందిస్తున్నది. 'మా ఓటు బీఆర్ఎస్‌కే' అంటూ పలు చోట్ల తీర్మానాలు చేస్తున్నది. మరోవైపు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటీ, మున్సిపల్, పరిశ్రమల శాఖల మంత్రి కేటీఆర్ ఐదు నియోజకవర్గాలు, రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖల మంత్రి హరీశ్‌రావు రెండు నియోజకవర్గాల్లో నిర్వహించిన బహిరంగ సభలకు జనం వేలాదిగా తరలివచ్చారు. జనాన్ని చూస్తే విజయోత్సవ సభలను తలపించగా, ప్రజాస్పందనకు ప్రతిపక్షాలు బేజారవుతున్నాయి. ఎన్నికల గడువు సమీపిస్తున్నా అభ్యర్థుల కోసం ఇంకా వెదుకుతూనే ఉన్నాయి. గులాబీ పార్టీ అభ్యర్థులు మాత్రం ఇప్పటికే నియోజకవర్గాలను చుట్టడమే కాదు, సకల జనులతో మమేకమవుతున్నారు. ఎన్నికల నోటిఫికేషన్‌తో ఏమాత్రం సంబంధం లేకుండా, తమదైన శైలిలో ప్రగతిని పరుగులు పెట్టిస్తున్నారు. మరోవైపు తమను ఆశీర్వదిస్తే భవిష్యత్‌లో చేపట్టబోయే అభివృద్ధి పనుల గురించి వివరిస్తుండగా, కాంగ్రెస్, బీజేపీని నమ్మితే జరిగే నష్టాలను బహిరంగ సభల ద్వారా అమాత్యులు కేటీఆర్, హరీశ్‌రావు అర్థమయ్యేలా వివరిస్తున్న తీరు ప్రజలను ఆలోచింపజేస్తున్నది. మొత్తంగా బీఆర్ఎస్‌కు ఆదరణ మరింత పెరుగడం, సభలు సక్సెస్ కావడంతో శ్రేణుల్లో నయాజోష్ కనిపిస్తున్నది.

- కరీంనగర్, అక్టోబర్ 7 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)



వేములవాడ: గృహలక్ష్మి ప్రొసీడింగ్ పత్రం అందిస్తున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్, ఎమ్మెల్యే రమేశ్‌బాబు, ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావు, తదితరులు

## మోసపోతే గోసపడుతం

- కాంగ్రెస్, బీజేపీతో రాష్ట్రానికి ప్రమాదం
- ఆ పార్టీల మాయమాటలు నమ్మద్దు
- సీఎం కేసీఆరే రాష్ట్రానికి శ్రీరామ రక్ష
- చల్మెడ లక్ష్మీనర్సింహారావును భారీ మెజార్టీతో గెలిపించాలి
- వేములవాడలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్
- బీసీబంధు చెక్కులు, గృహలక్ష్మి ప్రొసీడింగ్స్ అందజేత

.. 2లో

## గడపగడపకూ వెళ్లా.. ఆశీర్వాదం తీసుకున్నా

- అభివృద్ధిని ప్రజలు గుర్తించారు.. అందుకే ప్రజా ఆశీర్వాద యాత్రకు బ్రహ్మరథం పట్టారు
- ఇక కాంగ్రెస్ ఆటలు సాగవు
- మంథని గడ్డపై గులాబీ జెండా ఎగురవేస్తాం
- నేను పాలకుడిని కాదు.. ప్రజల సేవకుడిని
- అభివృద్ధి, సంక్షేమ పథకాలే నా విజయ సోపానాలు
- 'నమస్తే తెలంగాణ' ఇంటర్వ్యూలో మంథని బీఆర్ఎస్ అభ్యర్థి, జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్

.. IVలో



